**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం, ఏప్రిల్ 18, 2026 పేజీలు: 6


### రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా

# కొనుగోలు ప్రక్రియ

## వరి కొనుగోలు కేంద్రంను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**రామారెడ్డి ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)** రామరెడ్డి మండలలంలోని పోసానిపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు విధానాన్ని సమీక్షించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రతి వరి సంచికి 40.600 కిలోల తూకం ఉండేలా

### ఏసీబీకి చిక్కిన బిచ్కుంద

# ఎక్సైజ్ ఇన్స్పెక్టర్



**బిచ్కుంద ప్రతినిధి. 17ఏప్రిల్ ( ప్రజాజ్యోతి )** కామారెడ్డి జిల్లా బిచ్కుంద ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ దీను సత్యనారాయణ ఏసీబీ వలకు చిక్కారు. రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా శుక్రవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. కామారెడ్డి జిల్లా బిచ్కుందఎక్సైజ్ ఇన్స్పెక్టర్ దీను సత్యనారాయణ ఏసీబీ వలకు చిక్కారు. రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా శుక్రవారం ఏసీబీ అధికారులకు రెడ్యండెడ్గా పట్టుకున్నారు. బిచ్కుందలోని తన అద్దె ఇంట్లో ఫిర్యాదుడి నుంచి అధికారిక సహాయం పేరుతో ఇన్స్పెక్టర్ లంచం తీసుకున్నారు. గ్రామాల నుంచి కల్లు దుకాణాలు తరలించేలా ఒత్తిడి చేయకుండా ఉండేందుకు, మరిన్ని కేసులు నమోదు చేయకుండా

## పోచారం శ్రీనివాస్ రెడ్డి భారస ఎమ్మెల్యేనా?

# మళ్లీ బారాసలోకి ఎలా చేరుతారు..



బిచ్కుంద ప్రతినిధి 17 ఏప్రిల్ (ప్రజాజ్యోతి ) 2023 శాసనసభ ఎన్నికలు జరగగానే పదిమంది బారస ఎమ్మెల్యేలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. వీరిలో కామారెడ్డి జిల్లా బాన్స్వాడ నియోజకవర్గానికి చెందిన బారాస ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, 2023 ఎన్నికల్లో విజయం సాధించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి పేరిట సాకుచూపుతూ,పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇది ప్రపంచమంతా ఎరిగిన సత్యం. పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు, హైకోర్టు మూడు నెలల్లో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై సమగ్రంగా

# పోచారం శ్రీనివాస్ రెడ్డి భారస ఎమ్మెల్యేనా?

విచారణ జరిపి నివేదిక పంపాలని ఆదేశించింది, అంతేకాకుండా మూడు నెలల పాటు శాసనసభాపతి ప్రసాద్ కుమార్ విచారణ జరిపి, బారస నుంచి కాంగ్రెస్లోకి చేరినట్లు చెప్పుకుంటున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు,తమ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఖర కండిగ తెలిసి చెప్పారు. ఈ విషయంలో హైకోర్టు కూడా సమర్పించింది. పదిమంది బారాస ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని సభాపతి ప్రసాద్ కుమార్ వెల్లడించారు. శాసన సభాపతి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు తమ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలకు చుక్క ఎదురయింది . తమ తమ నియోజకవర్గంలో తాము ఏ పార్టీ ఎమ్మెల్యేలను అని చెప్పుకోలేని పరిస్థితి పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేల పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని సీనియర్ నాయకులు మంత్రి పదవులు, శాసనసభ ప్రతిగా పనిచేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోచారం ఇంటికి వెళ్లి కండువా కప్పి కాంగ్రెస్లోకి ఆహ్వానించారు. పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై హైకోర్టుకు బారస కార్యనిర్రాక అధ్యక్షుడు కేటీఆర్ ఆశ్రయించారు. హైకోర్టు ఈ విషయాన్ని సభాపతికే అప్పగించింది ; మూడు వారాల్లో ఈ విషయంపై ఏదో ఒకటి తేల్చాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో శాసనసభాపతి ప్రసాద్ కుమార్, తమ పార్టీలో చేరినట్లు చెప్పుకుంటున్న బారస ఎమ్మెల్యేలకు తమ పార్టీతో ఎలాంటి సంబంధం లేదు అని వెల్లడించారు. అయితే ఇప్పుడు పార్టీఫిరాయించిన ఎమ్మెల్యేలు ఏ పార్టీకి చెందినవారు? అన్నది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఇక బాన్సువాడ నియోజకవర్గంలో నాలుగు దశాబ్దాలు కాలంగా రా రాజుగా ఎదిగిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఏ ఆలోచనతో, ఏమి ఆశించో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం పట్ల నియోజకవర్గంలో తన ఆధిపత్యం పూర్తిగా తగ్గిపోయింది. ఒకవైపు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, మరొక పక్క ఆగ్రో పరిశ్రమల చైర్మన్ కాసుల బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి ముగ్గురు కూడా కాంగ్రెస్ నాయకులమని చెప్పుకుంటున్నారు. వాస్తవానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి బారాస పార్టీలో నుంచి కాంగ్రెస్లోకి దూరారు. ఒకటేసారి ఇది బాన్స్వాడ రాజకీయం రూపు రేఖలే మారిపోయింది. పోచారం వర్గం, ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం గా చీలిపోయి బాన్సువాడలో నువ్వా నేనా అనే చెందగా వీరి ఆగడాలు, అరాచకాలు పెరిగిపోయాయి. ఏది ఏమైనప్పటికీ పోచారం శ్రీనివాస్ రెడ్డి బారాస ఎమ్మెల్యే అని శాసనసభాపతి ప్రసాద్ కుమార్ వెల్లడించారు.

ఇప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి బరాస ఎమ్మెల్యే గా చెప్పుకోవచ్చు. ఎందుకంటే శాసన సభాపతి ప్రసాద్ కుమార్, పోచారం శ్రీనివాస్ రెడ్డి తో తమకు ఎలాంటి సంబంధం లేదు అని, పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, ఆయన ఇప్పటికీ బారాస ఎమ్మెల్యే అని శాసనసభాపతి ప్రసాద్ కుమార్ వెల్లడించారు. అయితే ఇప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీకి చెందిన వాడు. కొన్ని యూట్యూబ్ ఛానల్ పోచారం శ్రీనివాస్ రెడ్డి బారాసలోకి చేరుతున్నారని ప్రకటిస్తున్నారు. అసలు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీకి చెందిన వాడు? శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి పై ఏమని వ్యాఖ్యలు చేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి తమ పార్టీ ఎలాంటి సంబంధం లేదు అని చెప్పినప్పటికీ కొన్ని యూట్యూబ్ ఛానల్ పోచారం శ్రీనివాస్ రెడ్డి బారాసలోకి చేరుతున్నారని ప్రచారం జరుగుతుంది.

సభాపతి చెప్పిన విధంగా పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీతో ఏం సంబంధం లేదని స్పష్టంగా తెలుస్తుంది. బారాసలో ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి మళ్ళీ బారాసలోకి వస్తున్నారని పుకార్లు షికార్లు వినిపిస్తున్నాయి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను బారాసాల్లోకి చేర్పించుకునే పరిస్థితి లేదని గులాబీ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముందే హెచ్చరించారు. అయితే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను బారాసలోకి తీసుకొని ప్రసక్తి కనిపించడం లేదు. పోచారం శ్రీనివాస్ రెడ్డి చేయాల్సింది రెండే ఒకటి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి, ఎందుకంటే తాను బారాస ఎమ్మెల్యేగా చెప్పుకుంటున్నాడు. అయితే మళ్లీ ఎన్నికలు పెట్టి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తావో, బారస పార్టీనుంచి పోటీ చేస్తావో తెలుసుకోవాల్సిన విషయం కు పోచారం కు ఉంది . అధికారం పార్టీలో ఉన్నామని గొప్పగా చెప్పుకుంటున్నా పోచారం శ్రీనివాస్ రెడ్డి సిద్ధాపూర్ రిజర్వాయర్ పథకానికి నిధులు ఇవ్వడం లేదంటూ అధికార పార్టీపై తిరుగుబాటు చేశారు. తాను సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రిని అయినప్పటికీ తాను ఫోన్ చేస్తే సీఎం తో పాటు మంత్రులు కూడా తన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదంటూ ఆయన కడుపులో ఉన్న మాట బయటపెట్టారు . అంటే అసలు విషయం చూద్దాం కాంగ్రెస్ పార్టీ అంటే అది సముద్రం లాంటి పార్టీ పోచారం లాంటి ఎంతో పెద్ద నాయకుడు కూడా ఈ కాంగ్రెస్ పార్టీలో పెత్తనం కొనసాగదు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మరో ఐదుగురు మంత్రులే రాజ్యమేలుతున్నారు ఇప్పటివరకు ప్రాంతీయ పార్టీలో పనిచేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఒకవైపు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ నేత నందమూరి తారక రామారావు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, గులాబీ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పోచారం శ్రీనివాస్ రెడ్డికి తన అనుభవాన్ని బట్టి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారు. అవసరమైతే పోచారం నుంచి కేసీఆర్, చంద్రబాబు సలహాలు సూచనలు తీసుకున్నారు. అలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి సబ్జెక్టు పై అవగాహన కలిగిన పోచారం శ్రీనివాస్ రెడ్డి బారాసలోకి చేరడమే పెద్ద తప్పుగా జరిగింది. ఆయనను నమ్ముకున్న కార్యకర్తలను, నాయకులను నట్టేట ముంచారు. ఇప్పుడు అసలు విషయానికి వద్దాం పోచారం శ్రీనివాస్ రెడ్డి తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని చెప్పుకుంటున్నారు, కానీ శాసనసభాపతి ప్రసాద్ కుమార్ మాత్రం పోచారం కు తమ పార్టీతో ఎలాంటి సంబంధం లేదు, పోచారం శ్రీనివాస్ రెడ్డి బారాస ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారని శాసన సభాపతి వెల్లడించడం రాజకీయంలో ఒక చర్చ మొదలైంది. శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కాదు, భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన ఎమ్మెల్యేగా వెల్లడించారు. మళ్లీ పోచారం శ్రీనివాస్ రెడ్డి బారాసలోకి వస్తున్నారని పుకార్లు వినిపిస్తున్నాయి. ఒక్క విషయం ఆలోచించండి కన్న తల్లి లాంటి బారాస వదిలి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం, కానీ కానీ పోచారం శ్రీనివాస్ రెడ్డి తమ పార్టీకి చెందిన కారు అని కరాకండిగా ప్రకటించారు. ఇప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీ? బారాస, కాంగ్రెస్ ఎమ్మెల్యే నా? పబ్లిక్ టాక్ వినిపిస్తుంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటే వెంటనే బారాస పార్టీకి రాజీనామా చేసి మళ్లీ ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని నియోజకవర్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. పోచారం భవిష్యత్తు తెలుసుకోవాల్సిందే.

## రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా

# కొనుగోలు ప్రక్రియ

ఖచ్చితంగా కొలవాలని ఆదేశించారు.తూకం ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అనంతరం సన్న దాన్యం నాణ్యతను మిషన్ ద్వారా పరీక్షించి, తేమ శాతాన్ని పరిశీలించారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే కేంద్రంలో మౌలిక సదుపాయాలు, తాగునీరు,నిల్వ సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, డి ఎం. శ్రీకాంత్, డిసిఓ. రామ్మోహన్, తాసిల్దార్ ఉమలత, పంచాయతీ సెక్రెటరీ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తహసిల్దార్ కు మెమోరండం అందజేత




**రెంజల్, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలంలోని అన్ని శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు 51% ఎటువంటితో పిఆర్సి వెంటనే అమలు చేయాలని సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ సి పునరుద్ధరించాలని పెండింగ్లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలని హెల్త్ కార్డు వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా ఉద్యోగులు కోరడం జారిగింది ఈ కార్యక్రమంలో టి జి ఈ జెఎసి నాయకులు రెంజల్ తాసిల్దార్ శ్రవణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా 51 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి వెంటనే అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి ఒపీఎస్ ను పునరుద్ధరించాలని, పెండింగ్లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డు వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మేష అధ్యక్షులు అన్వర్,టిఎన్జివొస్ జాయింట్ సెక్రెటరీ గంగ రాజు,ఉపాధ్యక్షులు ముజామ్మిల్, కిషోర్ అసోసియేట్ అధ్యక్షులు తహెర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ, సాయిబాబా, సునీల్, నాందేవ్,శంకర్ జాదవ్, శ్రీరామ్, అపర్ణ,రాజశ్రీ, మండల పరిషత్ ఉద్యోగులు, తాసిల్ ఉద్యోగులు, వివిధ శాఖల ఉద్యోగులు, అందరు కలసి నల్ల బ్యాడ్జిలతో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి




ముప్కాల్: తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఉదయం ముప్కాల్ మండల కేంద్రంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. టీజీఈజేఏసీ పిలుపు మేరకు పీఆర్టీయూ టీఎస్ ముప్కాల్ మండల శాఖ తరుపున ఉపాధ్యాయ సంఘాలు, ఐకేపీ, రెవిన్యూ ఉద్యోగ సంఘాలతో కలిసి తహసీల్దార్ ముంతాజోద్దీన్ కు ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్, కొండ్రు నవీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరేందర్, శ్రీనివాస్, లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ, ఉపాధ్యాయులు, ఐకేపీ, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఏసీబీకి చిక్కిన బిచ్కుంద ఎక్సైజ్ ఇన్స్పెక్టర్

కల్లు దుకాణాలు యథావిధిగా నడిచేలా చూస్తానని చెప్పి రూ.2 లక్షలు డిమాండ్ చేశారు. తనిఖీల్లో అతని బ్యాగులో లెక్కల్లో చూపని రూ.45,760 నగదు కూడా లభ్యమైంది అని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.నిందిత అధికారిని అరెస్ట్ చేసి నాంపల్లిలోని హైదరాబాద్ అడిషనల్ స్పెషల్ జడ్జ్ ఫర్ ట్రయల్ ఆఫ్ ƒరాజు ఒ'ూజదీ కేసెస్ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేయాలని ఏసీబీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. వాట్సాప్ 9440446106, ఫేస్బుక్ (ంవశ్రీఖఅస్త్రుఖఅఖ ూజదీ), 2 (ఏవశ్రీఖఅస్త్రుఖఅఖ ూజదీ) ద్వారా కూడా సంప్రదించవచ్చు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ పేర్కొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన హోమ్ గార్డ్ కుమార్తె

**- రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ సాధించిన కుమారి నిమిత.**

**- 992 మార్కులు సాధించిన విద్యార్థినిని ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ**

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 17. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్ బి. సిద్దరాములు కుమార్తె కుమారి బి. నిమిత ఇంటర్మీడియట్ ఫలితాల్లో అసాధారణ ప్రతిభను కనబరిచారు. మొత్తం 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్‌ను కైవసం చేసుకోవడం విశేషం. ఈ అద్భుత విజయం పట్ల జిల్లా ఎస్పీ హర్షం వ్యక్తం చేస్తూ, కుమారి నిమితను మరియు ఆమె తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ విద్యార్థినిని శాలువాతో మరియు జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. నిమిత సాధించిన ఈ విజయం ఆమె అకుంఠిత దీక్షకు, పట్టుదలకు మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ఇలాంటి విజయాలు జిల్లా పోలీస్ కుటుంబాలకే కాకుండా, తోటి విద్యార్థులందరికీ గొప్ప స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. నిమిత




భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజానికి మంచి సేవలు అందించాలని జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆకాంక్షించారు.

# నిరుపయోగంగా ఉన్న చెత్త బండి




**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 17**

బీబీపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రజా పాలనలో భాగంగా గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి ప్రారంభించిన చెత్త బండి నిరుపయోగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్నది. ఇట్టి బండిని చిన్న చిన్న వీధులలో చెత్త సేకరణ కొరకు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇట్టి బండి గత నెల రోజుల నుండి డ్రైవర్ లేక నిరుపయోగంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి బండిని డ్రైవర్ ను పెట్టి చెత్త సేకరణ కొరకు ఉపయోగించాలని గ్రామం లోని చిన్న చిన్న వీధులలో చెత్త ను సేకరించి తమ సమస్యను తీర్చాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు.

# ఊపందుకున్న ఉపాధి పనులు.

బిచ్కుంద ప్రతినిధి. 17 ఏప్రిల్. (ప్రజాజ్యోతి )

పనులను చేస్తున్నారు కూలీల సంఖ్య పెరగడం వల్ల ఫీల్డ్ అసిస్టెంట్లు సంతోషంగా పని కల్పిస్తూ కూలీలకు తగు సూచనలు ఇస్తున్నారు. నెలలుగా పనులు కొనసాగుతున్న నేటికీ చేసిన పనులకు పైసలు రాక ఫీల్డ్ అసిస్టెంట్ లపై కూలీలు చేసిన పనులకు పైసలు రాక మొండి పడుతున్నారు.

ఏటా అమలు చేసే ఉపాధి హామీ పనులకు ఈ సంవత్సరం పనులు మొదలైనప్పటికీ నేటికీ పైసలు అందక గడ్డపారులు చదును చేసేదెలా ఇల్లు గడిచేదెలా అంటూ ఫీల్డ్ అసిస్టెంట్ లపై మొండి పడుతున్నారు.

**ఊపందుకున్న ఉపాధి పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు**

పల్లెల్లో ఊపందుకున్న పనులను అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

కూలీలకు తగు సూచనలు ఇస్తున్నారు.

రోజు రోజుకు కూలీల సంఖ్య పెరుగు తుండగా పంచాయతీ కార్యదర్శులు పని జరిగే ప్రదేశాన్ని పర్యవేక్షిస్తున్నారు. కానీ కూలీలకు డబ్బులు రాక సందిగ్ధంలో కూలీలు ఉన్నారంటూ మండల అధికారులతో చర్చించింది లేదు కూలీలకు డబ్బులు ఇప్పించింది లేదు మండుటెండలో పనులు చేసి పైనలకు ఎదురు చూడాల్సిందే నా అంటూ కూలీలు వాపోతున్నారు.

**పనుల ప్రదేశంలో వసతులు కల్పించని అధికారులు:--**

ఉపాధి పనులు జరిగే చోట నీడ సౌకర్యం కరువు....పని ప్రదేశంలో చలువ పందిళ్లు కరువు...కూలీలకు మంచి నీటి సౌకర్యం కరువు... పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు కరువు...పని ప్రదేశంలో గాయాలు అయితే ప్రథమ చికిత్స కిట్లు కరువు...చేయూత పథకంలో కోతలు, బలవంతపు నిబంధనలు?ప్రభుత్వం ఇచ్చేది ?2016... చేతికి వచ్చేది ?2000 మాత్రమే! చేయూత పథకం కింద ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుకు ?2016 అందజేస్తుండగా, గ్రామీణ తపాల కార్యాలయంలో మాత్రం కేవలం ?2000 మాత్రమే చెల్లిస్తున్నారని బాధితులు చెబుతున్నారు. మిగిలిన ?16 సమాధానం ఇవ్వకుండా గురించి తప్పించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.

ఈ చిన్న మొత్తాన్ని పట్టించుకోకపోయినా, వందలాది లబ్ధిదారుల విషయంలో ఇది పెద్ద మొత్తంగా మారుతుందని, దీని వెనుక ఉన్న అసలు కారణం ఏమిటో తెలుసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పింఛన్ కోసం ఒత్తిడి -- ఖాతా తప్పనిసరి, పాలసీ తప్పనిసరి? లబ్ధిదారులు చెబుతున్న మరో ముఖ్య అంశం---పింఛన్ పొందాలంటే తప్పనిసరిగా పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ అకౌంట్ తెరవాలని, లేకపోతే డిపాజిట్ చేయాలని, పాలసీ తీసుకోవాలని సిబ్బంది ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాల్లో లేని ఈ నిబంధనలను బలవంతంగా అమలు చేయడం వల్ల పేదలు మరింత కష్టాల్లో పడుతున్నారని వారు తెలిపారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులే ప్రధాన బాధితులుఈ వ్యవహారం వల్ల అత్యంత నష్టపోతున్న వారు వృద్ధులు, మహిళలు, వికలాంగులు.పింఛన్ కోసం పోస్ట్ ఆఫీస్ చుట్టూ గంటల తరబడి తిరగాల్సి వస్తోందని, సరైన సమాచారం లేకపోవడంతో అయోమయంలో పడుతున్నామని లబ్ధిదారులు చెబుతున్నారు. కొంతమంది భయంతో సిబ్బంది చెప్పినట్లు ఖాతాలు తెరిచి, అవసరం లేకున్నా డిపాజిట్లు కూడా చేస్తున్నారని సమాచారం.పని ప్రదేశంలో పైన ఉన్న వసతులు కల్పించకుండానే అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. పని ప్రదేశంలో పైనున్న వసతులు కల్పిస్తూ కూలీలకు వసతులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం విధించింది విధితమే పనిచేసిన కూలీలకు పైసలు అందక మండల వ్యాప్తంగా నిరాశకు గురవుతున్నారు.



పని ప్రదేశంలో ఫోటో క్యాప్చర్ రాక అవస్థలు పడుతున్న కూలీలు:--

పని ప్రదేశంలో ఫోటో క్యాప్చర్ రక పనిచేసే కూలీలకు ఇబ్బందికరంగా మారింది పనిచేసింది బాగానే ఉంది ఫోటో క్యాప్చర్ రాక ఇబ్బందిగా ఉంది ఫోటో క్యాప్చర్ రాక నా ఫోటో నీ ఫోటో అంటూ కూలీలు ఒకరిపై ఒకరు కోపగించుకుంటున్నారు. పని ప్రదేశంలో ఫోటో క్యాప్చర్ ను తొలగించి పాత మాదిరిగానే అమలు చేయాలని కూలీలు కోరుచున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేసిన పైసలు కూలీలకు వెంటనే అందించాలని పై అధికారులను కూలీలు కోరుచున్నారు.

"ఇవ్వకపోతే పింఛన్ లేదు" బెదిరింపుల ఆరోపణలు కొంతమంది లబ్ధిదారులు మరింత తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. "పోస్ట్ ఆఫీస్ లో ఖాతా లేకపోతే పింఛన్ ఇవ్వం", "పాలసీ తీసుకోకపోతే మీ డబ్బు ఆగిపోతుంది" అంటూ సిబ్బంది బెదిరిస్తున్నారని వారు చెబుతున్నారు. ఈ విధమైన ఒత్తిళ్లు ప్రజలపై మానసికంగా కూడా ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల్లో ఆగ్రహం – పారదర్శకత ఎక్కడ? ఈ ఘటనలతో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు అమలు దశలో ఈ విధంగా దెబ్బతింటే, ప్రజల నమ్మకం దెబ్బతింటుందని వారు అంటున్నారు. "మాకు రావాల్సిన డబ్బు పూర్తి ఇవ్వాలి. ఎలాంటి బలవంతపు నిబంధనలు వద్దు" అని లబ్ధిదారులు స్పష్టం చేస్తున్నారు..

తక్షణ విచారణకు డిమాండ్ ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, గ్రామీణ తపాల కార్యాలయంలో జరుగుతున్న చర్యలపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. సంక్షేమ పథకాల అసలు లక్ష్యం నెరవేరాలంటే...

చేయూత వంటి పథకాలు పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలంటే, అమలు స్థాయిలో పారదర్శకత, బాధ్యత, నిజాయితీ తప్పనిసరి.

లబ్ధిదారులకు పూర్తి మొత్తంలో ప్రయోజనం చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనం చేరే విధానాలు బలోపేతం చేయాలని సామాజిక వర్గాలు సూచిస్తున్నాయి.

ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా? లేకపోతే లబ్ధిదారుల సమస్యలు అలాగే కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.

6

# ఏ దశలోనైనా క్యాన్సర్ కు చికిత్స సాధ్యం

## డా. సుమంత్ కుమార్




**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**

క్యాన్సర్ వ్యాధి ఏ దశలో ఉన్నా సరైన వైద్యం ద్వారా రోగులను కాపాడవచ్చని సీనియర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సుమంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని యశోద ఆసుపత్రి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం వైద్య రంగంలో వచ్చిన ఆధునిక సాంకేతికతతో క్యాన్సర్‌కు సమర్థవంతమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. క్యాన్సర్ అనేక రకాలుగా ఉండే వ్యాధి అయినప్పటికీ, ప్రతి రకానికి ప్రత్యేక చికిత్స విధానాలు ఉన్నాయని వివరించారు. వ్యాధి నిర్ధారణ అనంతరం సంబంధిత మూడు విభాగాల వైద్యులు కలిసి రోగిని సమగ్రంగా పరిశీలించి చికిత్స అందిస్తారని తెలిపారు. నాలుగో దశలో ఉన్న క్యాన్సర్ రోగులను ఆధునిక వైద్యంతో నియంత్రించి, వారి జీవిత కాలాన్ని పెంచే అవకాశముందని చెప్పారు.క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయడం సులభమని, ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి బాధ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమ్మె విరమణ -- విధుల్లో చేరిక

**రాజంపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**

గత పది రోజులుగా విద్యుత్ శాఖ రాజంపేట సెక్షన్‌లో కొనసాగిన ఆర్టిజన్లు మరియు అన్‌మ్యాన్డ్ కార్మికుల సమ్మె శుక్రవారం విరమించబడింది. సమ్మె విరమణ అనంతరం కార్మికులు అందరూ తిరిగి విధుల్లో చేరినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రాజంపేట ఏఈ నాందేవ్ మాట్లాడుతూ, సేవలు పునరుద్ధరించబడినట్లు తెలిపారు.



# క్యాసంపల్లి రైతు వేదికలో 15వ ఫైనాన్స్ నిధులపై విస్తృత అవగాహన శిక్షణ

## సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు సమగ్ర మార్గదర్శనం

**కామారెడ్డి, రూరల్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండల కేంద్రంలోని మండల పరిషత్ ఆధ్వర్యంలో క్యాసంపల్లి రైతు వేదికలో గ్రామపంచాయతీ సర్పంచులు మరియు గ్రామ కార్యదర్శులకు 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయడం, నిధుల వినియోగంలో పారదర్శకతను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచులు, కార్యదర్శులకు 15వ ఫైనాన్స్ నిధులను ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవాలి, గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను ఎలా ప్రణాళిక చేయాలి అనే అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, వీధి దీపాలు వంటి ప్రాధాన్య పనులకు నిధులను కేటాయించే విధానాన్ని వివరించారు.

అలాగే గ్రామ సర్పంచుల బాధ్యతలు, గ్రామ కార్యదర్శుల విధులు, వారి మధ్య సమన్వయం ఎలా ఉండాలి అనే అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. నిధుల వినియోగంలో ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఖర్చుల నమోదులో పారదర్శకత ఉండాలని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికి వినియోగించాలనే విషయాన్ని అధికారులు నొక్కిచెప్పారు.

నిధుల వినియోగంలో జరిగే పొరపాట్లు, ఆడిట్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, పనుల ఎంపికలో ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం వంటి అంశాలపై కూడా స్పష్టమైన సూచనలు



అందించారు. గ్రామాభివృద్ధి సమిష్టి కృషితోనే సాధ్యమని, ప్రజల భాగస్వామ్యంతో పనులు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎంపీవో త్రివేద్ పాల్గొని స్వయంగా శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తే గ్రామాల రూపురేఖలు మారుతాయని తెలిపారు. సర్పంచులు, కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఆదర్శ గ్రామాల నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని అనేక గ్రామాల సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా నిధుల వినియోగంపై స్పష్టత పెరిగిందని పాల్గొన్న వారు తెలిపారు.

# లబ్ధిదారులు వెంటనే కేవైసీ చేయించుకోండి



**రాజరిపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండల కేంద్రంలోని రేషన్ డీలర్లు లబ్ధిదారులకు కీలక సూచనలు చేశారు. తమ వివరాల ధృవీకరణ (కేవైసీ)ను వెంటనే పూర్తి చేయించుకోవాలని కోరారు. డీలర్లు తమ వాట్సాప్ గుంపుల్లో లబ్ధిదారుల జాబితాను పంపించినట్లు తెలిపారు. ఆ జాబితాను పరిశీలించి, సంబంధిత లబ్ధిదారులు వెంటనే రేషన్ దుకాణాలకు వచ్చి కేవైసీ నమోదు చేయించుకోవాలని సూచించారు. రెండు రోజుల్లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయకపోతే రేషన్ సదుపాయాల్లో అంతరాయం కలిగే అవకాశం ఉందని డీలర్లు హెచ్చరించారు.

# అంగన్వాడి కేంద్రాల పర్యవేక్షణ

## పిడి. ప్రెమిల, సిడిపిఓ. పద్మ



**రామారెడ్డి ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ కమిటీ పర్యటనలో భాగంగా రామారెడ్డి మండల అంగన్వాడి కేంద్రాలను జిల్లా పిడి సందర్శించడం జరిగింది.99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా లబ్ధిదారులతో పోషణ పక్షం వేడుకలు జరిగాయి.పోషకాహార సమాచారం అందించారు. అదేవిధంగాచిరుధాన్యాలు,కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు మరియు గుడ్ల ప్రాముఖ్యతను వివరించారు.బాలమృతం,పి.ఎల్, ఎల్.డబ్ల్యూ లబ్ధిదారులకు భోజనం



గురించిన సమాచారం తెలుపడం జరిగింది.పిల్లల శారీరక, మానసిక ఆరోగ్య వికాసం కోసం పోషణ, సంరక్షణ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పెరుగుదల పర్యవేక్షణ, ప్రాముఖ్యతను,ప్రీ-స్కూల్ పిల్లలతో సంభాషించడం, వారికి పద్యాలు, కథలు చెప్పడం, వారిచేత కథలు చెప్పించడం వంటివి చేయడం జరిగింది.పిల్లల సంరక్షణ విషయమై అంగన్వాడీ టీచర్లతో, అదేవిధంగా హెల్పర్లతో మాట్లాడడం జరిగింది. ఆయా కేంద్రాలలో సరుకులు, ఆహార నిల్వలను తనిఖీ చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా పర్యవేక్షణ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఐసీడీఎస్ పీడీ. ప్రమీల, సీడీపీఓ పద్మ, సూపర్ వైజర్లు జ్యోతి, నీరజ, ఉమా, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, తల్లులు, గర్భిణులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ జాయింట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన



**రామారెడ్డి ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ జాయింట్ అసోసియేషన్, తెలంగాణ రెవెన్యూ ఉద్యోగులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రామారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు ప్రభుత్వం తక్షణమే పిఆర్సి వెంటనే అమలు చేయాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న డిఏ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఉద్యోగుల సమస్యలు అన్నింటినీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో తహసీల్దార్ బి.ఉమలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికాంత్, రామారెడ్డి, సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు, గ్రామ జిపిఓలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి అందజేత

**రామారెడ్డి ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన లోకుల పద్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు స్పందించి తక్షణమే 3లక్షల రూపాయల ఎల్ఓసి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్ తదితరులు ఉన్నారు.



# ప్రపంచ హీమోఫీలియా దినోత్సవం

## - డాక్టర్ సురేష్

**రామారెడ్డి ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రపంచ హిమోపిలియా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం హీమోఫీలియా బ్లీడింగ్ డిసార్డర్ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం.ఇది ఒక జెనెటిక్ డిసార్డర్ అంటే తల్లిదండ్రుల నుండి పిల్లలకు వచ్చే వ్యాధి.ఈ వ్యాధిలో శరీరంలో అవసరమైన క్లాటింగ్ ఫ్యాక్టర్స్ 9,8 తక్కువగా ఉండటం వల్ల రక్తం సరిగ్గా గడ్డకట్టదు. ఫలితంగా చిన్న గాయం అయినా ఎక్కువసేపు బ్లీడింగ్ కొనసాగుతుంది. దీనివలన ఆరోగ్యం పై ప్రభావం చూపుతుంది.హీమోఫీలియా వ్యక్తిగత ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. చిన్న పిల్లలలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది చిన్న గాయాలు కూడా ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా మోకాళ్లు, మడమల లో బ్లీడింగ్ జరిగితే, అది జాయింట్ డ్యామేజ్ కి దారితీస్తుంది తరచూ బ్లీడింగ్ ఎపిసోడ్స్ రావడం వల్ల పిల్లల డైలీ ఆక్టివిటీస్, ఎడ్యుకేషన్, కాన్ఫిడెన్స్,పై ప్రభావం పడుతుంది. సరైన చికిత్స లేకపోతే,ఇది పర్మినెంట్ డిసేబులిటీ కి కారణమవుతుంది.హీమోఫీలియా పూర్తిగా నివారించలేనప్పటికీ, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే దీని ప్రభావాన్ని తగ్గించవచ్చుకుటుంబంలో కౌన్సిలింగ్ తీసుకోవాలి.గర్భధారణ సమయంలో సరైన స్క్రీనింగ్ చేయించాలి.ప్రతి ఒక్కరికీ సరైన చికిత్స అందేలా చేయడం ద్వారా మనం ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చు అని ప్రజలలో అవగాహన పెంచేందుకు ఆశా వర్కర్లతో ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోడు భూములకు వెంటనే పట్టాలివ్వాలి





### రైతు సంక్షేమ కమిషన్ సమావేశంలో నేతల డిమాండ్

గాంధారి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కీలక సమావేశంలో పోడు భూముల సమస్య ప్రధానంగా చర్చకు వచ్చింది. ఏళ్ల తరబడి అటవీ భూములను సాగు చేసుకుంటున్న అర్హులైన రైతులకు ఇప్పటివరకు పట్టాలు అందలేదని నేతలు ఆవేదన వ్యక్తం చేస్తూ, వెంటనే పట్టాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమావేశంలో రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, సభ్యులు గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తదితరులు పాల్గొని రైతుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. పోడు భూములపై స్పష్టమైన విధానం అమలు చేసి, అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేయాలని వారు అభిప్రాయపడ్డారు.మాతుర కాయితి లబానా రాష్ట్ర అధ్యక్షుడు బస్సి తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ, తాము గత 50 ఏళ్లుగా అటవీ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ పట్టాల మంజూరు కాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పోడు పట్టాల విషయంలో బీసీ, డీ వర్గాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇచ్చి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే లబానా తాండాలు అటవీ ప్రాంతాల్లో ఉన్న నేపథ్యంలో అక్కడి పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశానికి జిల్లా సూపరింటెండెంట్, ఆర్డీవో, అటవీ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు హాజరై రైతుల విన్నపాలను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో బంజారా జిల్లా అధ్యక్షుడు సురేందర్, ప్రతాప్ నాయక్, మోహన్ నాయక్, గాంధారి మండల బంజారా అధ్యక్షుడు బోట్టు మోతిరాం నాయక్, గాంధారి మండల లబానా అధ్యక్షుడు గోతి దర్బార్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, గాంధారి మండల లబానా యూత్ అధ్యక్షుడు బస్సి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కాయితి తండా పంచాయతీలో ఉపసర్పంచ్,వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఎంపీడీవో రాజేశ్వర్‌కు ఫిర్యాదు

**గాంధారి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని కాయితి తండా గ్రామ పంచాయతీలో పాలన వ్యవస్థపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. పంచాయతీ రాజ్ చట్టాన్ని పక్కనపెట్టి సర్పంచ్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఉపసర్పంచ్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు వారు ఎంపీడీవో రాజేశ్వర్‌ను శుక్రవారం కలిసి అధికారికంగా ఫిర్యాదు చేశారు.గ్రామ పంచాయతీలో జరగాల్సిన సాధారణ బాడీ మీటింగ్‌లు సైతం నిర్వహించకుండానే అభివృద్ధి నిధులు వినియోగిస్తున్నారని సభ్యులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస సమాచారం లేకుండానే లక్షల రూపాయల బిల్లులు మంజూరు చేసి నిధులు డ్రా చేస్తున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.గ్రామాభివృద్ధి నిర్ణయాలు పూర్తిగా ఏకపక్షంగా జరుగుతున్నాయని, "నాకు తెలియకుండా గ్రామంలో ఏ పని జరగదు" అన్న ధోరణి కొనసాగుతోందని సభ్యులు ఆరోపించారు.సర్పంచ్ కుటుంబ సభ్యులు పంచాయతీ వ్యవహారాల్లో అనధికారికంగా జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్, ట్రాలీలను వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారని, దీనిపై ప్రశ్నించిన సిబ్బందిని బెదిరించిన ఘటనలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఎండాకాలం నేపథ్యంలో గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమవుతున్నప్పటికీ, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టే ప్రయత్నాలను సైతం అడ్డుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజా అవసరాల కంటే వ్యక్తిగత ఆధిపత్యానికి ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.సర్పంచ్ వ్యవహారశైలిపై అసంతృప్తితో ఉపసర్పంచ్ ఎం. వెంకట్రామ్ నాయకత్వంలో పలువురు వార్డు సభ్యులు ఎంపీడీవో రాజేశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌పై తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## దుర్గం, సీతాయిపల్లి గ్రామాల్లో సీసీ రోడ్ల పనుల ప్రారంభం

**గాంధారి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. స్థానిక శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశాల మేరకు దుర్గం, సీతాయిపల్లి గ్రామాల్లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.దుర్గం గ్రామంలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించగా, సీతాయిపల్లి గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గత కొంతకాలంగా ఈ గ్రామాల్లో సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో వీధులు బురదమయంగా మారడంతో రవాణా కష్టతరమవుతుండేదని, ఈ సీసీ రోడ్ల నిర్మాణంతో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు పేర్కొన్నారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడడంతో గ్రామాల రూపురేఖలు మారనున్నాయని అధికారులు ధీమా వ్యక్తం చేశారు.అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించడంపై గ్రామస్తులు



హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే మదన్ మోహన్ తో పాటు అధికారులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు



## నేటి నుండి మూడు రోజుల పాటు సెన్సస్-2027 శిక్షణ తరగతులు

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 17. (ప్రజాజ్యోతి)



శుక్రవారం జనగనన ప్రక్రియ పై ఇన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు రేపటి నుండి మూడు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ తరగతుల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మెదటి విడత లో తాడ్వాయి, లింగంపేట్, బిచ్కుందా, మాచారెడ్డి, సదాశివనగర్, జుక్కల్, మద్నూర్, గాంధారి, పిట్లం, నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి, బిర్కూర్, బాన్సువాడ మండలాల్లో సెన్సస్-2027 శిక్షణ తరగతులు నిర్వహించబడనున్నాయని అలాగే, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కౌన్సిల్ కామారెడ్డి పరిధిలో 2 బ్యాచ్‌లుగా శిక్షణ నిర్వహించబడుతుందని అన్నారు. ఈ శిక్షణ తరగతులను క్రమ శిక్షణ తో వింటూ అవగాహన చేసుకొని జన గణన ప్రక్రియ లో తప్పులు దొర్ల కుండా సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.

## కార్మికుల భవన నిర్మాణ కొరకు ఖాళీ స్థలాన్ని కేటాయించాలి

**-తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన కార్మికులు**



నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి)

నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో గల కార్మికుల భవన నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించాలని శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తాపీ మేస్త్రి వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ బిక్షపతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లోని భవన నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రిగా పనులు చేస్తున్న 125 మంది కార్మికులు ఉన్నామని,మాకు సంబంధించిన సమావేశాలను నిర్వహించుకొనేందుకు స్థలం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని,నూతన భవన నిర్మాణం కొరకు మండల కేంద్రంలో ఖాళీ స్థలాన్ని కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షుడు కిషన్, కార్యదర్శి యాదగిరి,సభ్యులు సత్యనారాయణ, దుర్గయ్య, అంజయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## సాలూర లో. నివారణకు ట్రాఫిక్ పోలీస్ తప్పనిసరి రూరల్ సిఐ విజయ్ బాబు...

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్. 17..**

సాలూరమండలంలోని రోడ్లపై ధాన్యం ఆరబోసే క్రమంలో విధిగా ట్రాఫిక్ హోల్స్ ఏర్పాటు చేసుకుని ప్రమాదలు జరగకుండా చూసుకోవాలన్నారు బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు సూచించారు సాలూరు మండలంలో నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన సదస్సులో సిఐ విజయబాబు మాట్లాడుతూ వాహనదారులు భద్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ హోల్స్ రేడియం గుర్తులు ఉంచాలన్నారు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణా నష్టాన్ని వివరించాలని సీఐ. విజయబాబు అన్నారు



# ఆత్మహత్య కు యత్నించిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

**-100కు డయల్ సమాచారం ఆధారంగా రక్షించిన పోలీసులు**
**-ఆత్మహత్య యత్నం నుంచి కాపాడిన పోలీసులు వినయ్,మురళి**
**-క్యాష్ రివార్డ్ తో అభినందించిన ఎస్పీ రాజేష్ చంద్ర**

**సదాశివనగర్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**

చకచక్యంగా వ్యవహరించి చావు నుండి ఓ వ్యక్తిని కాపాడిన పోలీసులకు అభినందనలు వెలువెత్తుతున్నాయి వివరాలు ఇలా ఉన్నాయి ఎస్సై పుష్పరాజ్. తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం సుమారు మధ్యాహ్నం 01:00 గంటల సమయంలో అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామం నుండి 100 కు డయల్ కు వచ్చిన సమాచారం మేరకు మెరు కృష్ణమూర్తి అనే వ్యక్తి ఆత్మహత్యకు యత్నిఇస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. సదాశివనగర్ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్టు సిబ్బంది పీసీ-2963 సిహెచ్ వినయ్ రెడ్డి. హెచ్ జి-709 ఆర్.మురళి. అలాగే ఐటీ కోర్ ఏఆర్ హెచ్ సి శ్రీనివాస్. తక్షణమే స్పందించి టేక్రియల్ చెరువు వద్దకు చేరుకుని వ్యక్తిని గుర్తించారు. సమయోచితంగా మాట్లాడిస్తూ అతని దృష్టిని మళ్లిస్తూ చకచక్యంగా వ్యవహరించి ఆత్మహత్య యత్నం నుండి సురక్షితంగా కాపాడి అనంతరం అతని కుమారుడికి అప్పగించారు. పోలీస్ సిబ్బంది చూపిన అప్రమత్తత వేగవంతమైన స్పందన మరియు మానవత దృక్పథం ప్రశంసనీయం వారి సేవలు అభినందనీయమైనవి వ్యక్తిని



రక్షించినందుకు కానిస్టేబుల్ వినయ్ రెడ్డి. మరియు హోంగార్డు మురళిని జిల్లా ఎస్పీ రాజచంద్ర. వారిని క్యాష్ రివార్డు తో అభినందించారు. పోలీస్ సిబ్బంది చూపిన అప్రమత్తత వేగవంతమైన స్పందన మానవత దృక్పథం ప్రశాంశనీయం వారి సేవలు అభినందనీయమైనవి అని ఎస్సై పుష్పరాజ్. తెలియజేశారు.

# రెండు తండాలలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ

**-టీకాలు వేయడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుదల డాక్టర్ సూచన**
**-పశువులకు టీకాలు పూర్తి**
**-8 వ దశ కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్మన్ సంగయ్య నాయక్**

**సదాశివనగర్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**

జాతీయ పశువ్యాధి నియంత్రణలో భాగంగా ఫుడ్ అండ్ మౌత్ వాక్సినేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం లక్ష్మీ నాయక్ తొండ పుర్య నాయక్ తండ లలో నిర్వహించారు. మండలపశు వైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్. ఏఎంసి చైర్మన్ లక్ష్మీ నాయక్ తండ సర్పంచ్ ప్రమీల-మోహన్ సింగ్ సూర్య నాయక్ తండ సర్పంచ్ మాలోత్ ప్రవీణ్. 8 వ దశ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ఫుడ్ అండ్ మౌత్ వ్యాధులు పశువుల లో వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి అని దీనివలన పాలు తగ్గడం పెరుగుదల తగ్గడం వంటి సమస్యలు రావడం వలన రైతులకు భారీ ఆర్థిక నష్టం కలుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 295 పశువులకు టీకాలు వేయడం జరిగింది. టీకాలు వేసిన ప్రతి పశువు వివరాలు భారత్ పశుదాం యాప్ ద్వారా నమోదు చేయడం జరిగింది అలాగే పశువుల యజమానులు రిజిస్టర్ మొబైల్ నెంబర్లకు ఓటీపీ పంపించి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయడం తద్వారా డేటా నమోదు పారదర్శకంగా



నిర్వహించబడింది అన్నారు. ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పాడి రైతులు ఉచిత గాలికుంటు వ్యాధి నివరణ తీగలు వేసుకోవాలని పాడి రైతులకు తెలియజేశారు. పాడి రైతులు పశువులకు టీకాలు వేయించడం వల్ల పాల ఉత్పత్తి పెరుగుదల రోగనిరోధక శక్తి పెరుగుదల ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ అహల్య. ఓఎస్ సాయి. ఇస్మాయిల్ గోపాల మిత్రులు కాశిరెడ్డి. రాజేశ్వర్. మురళి. పాడి రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల రిజర్వేషన్ల వర్గీకరణ పై ఆందోళన

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 17. (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి 15% రిజర్వేషన్లలో వర్గీకరణ ప్రకారం జనాభా దామాషా ప్రకారం 11% రిజర్వేషన్లు మాదిగలకు కేటాయించారు మాదిగల జనాభా 10 నుండి 11% ఉంటుందని అధినేత మందకృష్ణ మాదిగ మొదటి నుండి చెబుతున్నారు సర్వేలో స్పష్టమైంది ఇంకా పూర్తిస్థాయిలో శాస్త్రీయంగా జరగలేదు అలా జరిగితే మా జనాభా ఇంకా రెట్టింపు స్థాయిలో పెరుగుతుందని నిజమని కొంతమంది మేధావులు ముసుగులో జాతికి అన్యాయం చేసి విధముగా కేటాయించిన తొమ్మిది శాతం రిజర్వేషన్లను స్వాగతించిన విషయం తెలిసింది వారు జాతికి ద్రోహం విధంగా జోల జాతిను స్థానం ఉండదు ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చే సందర్భంలో లోనే మందకృష్ణ మాదిగ 11% వాటా మాదిగలకు కేటాయించాలని రేవంత్ రెడ్డి ని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు. మాదిగలకు జరిన అన్యాయాన్ని రేవంత్ రెడ్డి మీదనే సరిదిద్దాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి పైనే ఉంది మాదిగల్లో ఉన్న పేదరికం తొలగించడానికి అన్ని రకాల నిర్ణయం తీసుకోవాలి మందకృష్ణ మాదిగ వారి నేతృత్వంలో మాదిగ జాతి మరింత బలమైన శక్తిగా ఎదిగాలి ఆత్మ జ్యోతి రావు పూలే ద్విశాత జయంతి ఉత్సవాల అత్యున్నత కమిటీలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి చోటు కల్పించడం దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి యావత్తు మాదిగ ల జాతి కర్మ కృతజ్ఞతలు ఇది మా జాతికి లభించిన గౌరవం ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట్ రాములు మహిళా జిల్లా అధ్యక్షులు సత్తి గారి లక్ష్మి దోమకొండ మండల అధ్యక్షులు గణేష్ తాడ్వాయి మండల అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## చేద్మల్ తాండ లో విద్యార్థుల భోజనం పై ప్రత్యేక దృష్టి

### పాఠశాల చైర్మన్, ఉపసర్పంచ్ తనిఖీ



**గాంధారి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం చద్మల్ తాండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఉపసర్పంచ్ అంగోత్ ప్రవీణ్ నాయక్ పరిశీలించారు. అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల చైర్మన్ మాళి సేవ్ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ప్రవీణ్ నాయక్ విద్యార్థులతో ముచ్చటించి, భోజనం రుచిగా ఉందా, మెనూ ప్రకారం ప్రతిరోజూ గుడ్లు అందిస్తున్నారా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు.విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని వంట సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా పాటిస్తూ, నాణ్యమైన బియ్యం, కూరగాయలను ఉపయోగించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాళి సేవ్ నారాయణ, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రుడిని ఆస్పత్రిలో చేరిస్తే రూ.25 వేల ప్రోత్సాహకం..




**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):**
రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి గంటలో (గోల్డెన్ అవర్)లో బాధితుల్ని ఆస్పత్రిలో చేర్పిస్తే వారికి.. రహవీర్ పథకం కింద రూ. 25వేల నగదును ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తుందని ఎస్ఐ భార్గవ్ గౌడ్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం వద్ద అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే వారిని ఆసుపత్రికి తలపిస్తే జీవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, సమయంను వృధా చేయకుండా మొదటి గంటలకు బాధితులను ఆసుపత్రికి తరలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రజలకు వివరించారు. ప్రమాదాల కారక రోడ్లు, ప్రాంతాల్ని గుర్తించి భద్రతా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్, ప్రథమ చికిత్స, సీపీఆర్ గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ఇబ్బంది,వైద్య సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదంపై అవగాహన

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 17..**

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో అగ్నిప్రమాదంపై అవగాహన కల్పించిన ఫైర్ పోలీసులు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బోధన్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులకు సిబ్బందికి అభిమాపక కేంద్రం అధికారులు వివరించారు అగ్గిమాపక వారోత్సవాలు భాగంగా అవగాహన కల్పించారు అగ్నిప్రమాదం జరిగిన సందర్భంలో స్పందించాల్సిన తీరు వివరించారు ఈ కార్యక్రమంలో బోధన్ అజ్ఞాపక కేంద్రం అధికారి. కే.సుభాష్ సిబ్బంది ఏం. నరసయ్య మహమ్మద్ నజీమ్. కే గంగారం హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు



# అప్పుల బారిన పడి వ్యవసాయ భూమిలో మహిళ మృతి

## –కామారెడ్డి మండలంలో విషాద ఘటన
## – కుటుంబ పరిస్థితులే కారణమా?



**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలంలోని రాఘవపూర్ శివారులో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకున్న మహిళ మృతి సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితులు కలిసివచ్చి ఈ దుర్ఘటనకు దారితీసినట్టుగా ప్రాథమికంగా భావిస్తున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దోమకొండ మండలం చింతమన్‌పల్లి గ్రామానికి చెందిన శివాయపల్లి లింగవ్వకు కామారెడ్డి మండలం రాఘవపూర్ శివారులో వ్యవసాయ భూమి ఉంది. ప్రతిరోజులాగే శుక్రవారం సాయంత్రం ఆమె తన వ్యవసాయ పనుల నిమిత్తం భూమికి వెళ్లింది. అయితే కొంతసేపటికి అదే భూమిలో ఆమె మృతదేహం కనిపించడం స్థానికులను కలచివేసింది.మృతురాలి భర్త ఇప్పటికే మరణించగా, కుటుంబ బాధ్యతలన్నీ ఆమె భుజాలపై పడినట్లు సమాచారం. ఈ క్రమంలో ఆమెపై అప్పుల భారం పెరిగినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు అధికమవడంతో తీవ్ర మనస్తాపానికి గురైై ఈ దారుణానికి పాల్పడినట్టుగా అనుమానిస్తున్నారు. అయితే ఘటనకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనతో రాఘవపూర్, చింతమన్‌పల్లి గ్రామాల్లో విషాద వాతావరణం నెలకొంది. గ్రామస్థులు, బంధువులు మృతురాలి మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

# బోధన్ వైద్య సిబ్బందికి హెచ్ఎంఐఎస్ పై శిక్షణ



**ప్రజా జ్యోతి బోధన్. ఏప్రిల్ 17..**
బోధన్ డివిజన్ లోని ఎమ్మెల్ హెచ్.పీలు ఏఎన్ఎంలకు హెచ్ఎంఐఎస్లకు సాఫ్ట్వేర్ పై శిక్షణ నిర్వహించారు డాక్టర్. బి. రాజశ్రీ మాట్లాడుతూ వైద్య సేవల ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు అలాగే పెరుగుతున్న ఎండల దృష్ట్యా వడదెబ్బని అవగాహన కల్పించాలని. నీరు మజ్జిగ ద్రవపదార్థాల లాంటి వి. తీసుకునేలా సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు

# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్‌ల వితరణ

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:**
కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) పథకం కింద, కెనరా బ్యాంక్ ఏర్గట్ల బ్రాంచ్ మేనేజర్ రాకేష్ రెడ్డి జెడ్ పి. హెచ్ .ఎస్ తడ్‌పాకల్ పాఠశాల విద్యార్థులకు యూపీఎస్ తో కూడిన 4 కంప్యూటర్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఏర్గట్ల కెనరా బ్యాంక్ గతంలో కూడా( సి ఎస్ ఆర్)కార్యక్రమశీ లో భాగంగా 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న ఎస్ సీ/ఎస్ టి బాలికలకు స్కాలర్‌షిప్‌లను అందించిందని తెలిపారు.ఈ సహకారం ద్వారా పాఠశాలలో డిజిటల్ విద్యా వాతావరణం మరింత బలోపేతం కావడంతో పాటు, విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి అని చెప్పారు కెనరా బ్యాంక్ వంటి సంస్థల సి ఎస్ ఆర్ కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయనీ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావీద్ తెలియజేస్తూ బ్రాంచ్ మేనేజర్ కు పాఠశాల బృందం సన్మానం చేయడం జరిగింది



ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, రాములు, రవి, నవీన్, భూపతి, ఆనంద్, చక్రపాణి, దేవానంద్ గౌడ్ ,కృష్ణ ప్రసాద్, స్వప్న, విజయ తదితరులు పాల్గొన్నారు.

# టోర్నమెంట్ ఫీజు కొరకు కొత్తపల్లి రవికిరణ్ 5 వేల రూపాయలు సహాయం..




రుద్రూర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :
నిజామాబాద్ జిల్లా స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (చీూజ) ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రీమియర్ లీగ్ (చీూ) జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. ఈ మెగా టోర్నమెంట్ నిర్వహణకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సీపి సాయి చైతన్య చీూజ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో రుద్రూర్ గ్రామం నుండి ఫుడ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. టోర్నమెంట్ లో ఎంట్రీ ఫీజు కొరకు రుద్రూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి రవి కిరణ్ 5000 రూపాయల సహాయాన్ని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటిలు షేక్ ఇంతియాజ్, ప్రకాష్, క్రికెట్ క్యాప్టెన్ జమీల్, పోలీసు సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర, మండల స్థాయి టాపర్‌లకు ఘన సన్మానం

**రెంజల్, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండల కేంద్రంలో తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల రాష్ట్ర స్థాయి, మండల స్థాయి విద్యార్థిని విద్యార్థినిలకు స్వచ్ఛందంగా తాహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో వారణాసి కమలాకర్, మండల విద్యాశాఖ అధికారి కట్ట. ఆంజనేయులు ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో అధ్యాపకులు బోధించిన బోధన అవలంబించుకొని అధ్యాపకుల ప్రోత్సాహంతో ఇంటర్ మొదటి సంవత్సరం నాబన్ ఫాతిమా బైపీసీలో 437/440 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం, ఉమేరా జైనాభి మొదటి సంవత్సరం బైపీసీలో 437/440 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండవ స్థానం, జే.అంజలి బైపీసీ మొదటి సంవత్సరం బైపీసీలో 436/440 మార్కులు సాధించి రాష్ట్రంలో మూడో స్థానం, సాలీన ఆరా మొదటి సంవత్సరం ఎంపీసీలో 463/470 మార్కులు సాధించి రాష్ట్రంలో 77 స్థానం మండల టాపర్ స్థానం, తబసుమ్ బేగం మొదటి సంవత్సరం ఎంపీసీలో 459/470 మార్కులు సాధించారు., మిస్ బ మహీన్ రెండవ సంవత్సరం ఎంపీసీలో 975/1000 మార్కులు సాధించారు.రనీయ జమీల్ రెండవ సంవత్సరం ఎంపీసీలో960/1000, ఎస్.కె షాహిరిన్ రెండవ సంవత్సరం బైపిసి లో 987/1000 మార్కులు సాధించి మండల టాపర్ గా అర్జియా బెగం రెండవ సంవత్సరం బైపీసీలో987/1000 మార్కులు సాధించి మండల మండల టాపర్ గా , సానా ఫాతిమా రెండవ సంవత్సరం బైపిసి లో 985/1000 మార్పులు సాధించి మండల టాపర్ స్థానంలో నిలిచి మండల, అల్పసంఖ్యాకుల గురుకుల పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టినటువంటి విద్యార్థినులకు శాలువలతో ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టి అభినందించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఉపాధ్యాయులు బోధించిన బోధనలతో విద్యార్థినిలు కార్పొరేట్ కాలేజీలో తరహా రాష్ట్రస్థాయిలో రాణించడం గర్వకారణం అని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనను దృష్టిలో పెట్టుకొని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో వారణాసి కమలాకర్, మండల విద్యాశాఖ అధికారి కట్ట.ఆంజనేయులు తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ ప్రధానోపాధ్యాయులు సభఅర్షిన్, జిపిఓ ఈశ్వర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సిసి ల సంక్షేమం కోసం కృషి చేస్తా



**మోర్తాడ్ ఏప్రిల్ 17**
**( ప్రజా జ్యోతి )**
మహిళల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీసీల సమస్యల సాధన కోసం ప్రయత్నం చేస్తానని ఐకెపి సీసీల సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు తడకాల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి సీసీల సమావేశంలో ఆయనను జిల్లా అధ్యక్షుడిగా ఎక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని మహిళా సంఘాల అభ్యున్నతి కోసం సీసీలు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని, అయినప్పటికిని అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారి సమస్యల పరిష్కారం కోసం తాను రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల సీసీలు పాల్గొన్నారు